25

...పాతికేండ్ల సారస్వత సేవ...

# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక మార్చి, 2014 ₹ 25

# మిసిమి
మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**
*- Dammapada.*

**సంపుటి 25 మార్చి 2014 సంచిక 3**



ప్రధాన సంపాదకుడు
చెన్నూరు ఆంజనేయ రెడ్డి

సంపాదకుడు
వల్లభనేని అశ్వినీకుమార్

సహాయ సంపాదకుడు
కాండ్రేగుల నాగేశ్వరరావు

సమాలోచక మండలి

డాక్టర్ జె. లక్ష్మిరెడ్డి
డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి
కుర్రా జితేంద్రబాబు
నందిగం కృష్ణారావు

సంస్థాపక సంపాదకులు
**రవీంద్రనాథ్ ఆలపాటి**



<u>*Printed & Published by*</u>

**Bapanna Alapati**
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536
E-mail : misimi_monthly@yahoo.in
www.misimimonthly.com
e-magazine : www.kinige.com/misimi

| | |
|---|---|
| ప్రతి : ₹ 25 | సంవత్సరానికి : ₹300 |
| విదేశాలకు ప్రతి : $ 2.50 | సంవత్సరానికి : $ 25 |

(Library of Congress Control Number)
LCCN 91-903060


# ఈ నెల...


లేఖ .................................................. 3

నాట్యతత్త్వం .................................................. 5
– పసుపులేటి పూర్ణచంద్రరావు

ఆగమగీతి – ఆలూరి బైరాగి.................................. 13
– ప్రొ. రావినూతల సత్యనారాయణ

బళ్ళారి మళ్లీ మనదైతే .................................. 22
– గుత్తి (జోళదరాశి) చంద్రశేఖరరెడ్డి

ఇందులేఖ .................................................. 28
– చందు మీనన్; మిసిమి డెస్క్

బ్రిటన్ నాటక రంగం.......................................... 33
– చాట్ల శ్రీరాములు

సుగాలీల సామెతలు .......................................... 38
– దుంగావత్ నరేష్ కుమార్ నాయక్

మేఘదూతంలో యక్షుడు.................................... 42
– ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

తెలుగు స్వీయచరిత్రలలో – తల్లి ప్రస్తావన................. 46
– కణుగుల వేంకటరావు

తెలుగు సంస్కరణోద్యమం .................................. 52
– ఆచార్య ఎలవర్తి విశ్వనాథరెడ్డి

కళా రంగంలో నూజివీడు .................................. 57
– జి.వి.ఆర్.కె. సుబ్బరాయమూర్తి

భారతీయ చిత్రలేఖనోదయము .............................. 63
– తలిశెట్టి రామారావు

ప్రసార సాధనాలలో తెలుగు.................................. 71
– బి. నాగశేషు

మా తెలుగు మాష్టారు... .................................. 74
– వేలూరి వేంకటేశ్వర రావు

నాయకురాలు నాగమ్మ ...................................... 77
– వై. హెచ్. మోహన్‌రావు

నాటి పాలీ భాష .......................................... 79
– కుర్రా జితేంద్రబాబు

భగవద్గీతలో బౌద్ధం .......................................... 85
– భదంత ఆనంద కౌసల్యాయన్ ; జె. లక్ష్మిరెడ్డి

పుస్తక పరిచయం.......................................... 92

నవ్వులు .................................................. 94


| | | |
|---|---|---|
| ముఖచిత్రం : ఈ బొమ్మ నాది | చిత్రకారులు – | రోటమ్ గ్రూస్ |
| రెండవ అట్ట : చరిత్ర పుటలు | | విజయ్ చౌహాన్ |
| మూడవ అట్ట : దక్కన్ పీఠం | | రోహిణీకుమార్ |
| నాల్గవ అట్ట : ఈ నేల నాది | | మార్టిన్ గ్రిల్లీ |


వివరాలు 48వ పుటలో...

ఎన్నోమార్లు **మిసిమి** సంపాదకమండలి చర్చల్లో 'సాహిత్యం' చోటుచేసుకుంటోంది. ఏది 'సాహిత్యం'? ఆంగ్లంలో 'లిటరేచర్' అనే పదాన్ని మనం 'సాహిత్యం'గా అనువదించుకున్నాం. లిటరేచర్ అనేది చాలా విస్తృతార్థంలో వాడబడింది. నిజానికి పాశ్చాత్య దేశాల్లో లిటరేచర్‌ని కూడా ఆర్ట్ అనే అంటారు.

మన పండితులు భారత, రామాయణాలనే సాహిత్యమన్నారు. మిగతా రచనలను వాఙ్మయమనే వర్గీకరించారు, ప్రబంధ కావ్యాలతో సహా. ఇప్పుడు మనం తెలుగులో రాయబడిందంతా సాహిత్యమనే అంటున్నాం. శాస్త్రవిజ్ఞాన పుస్తకాలు, గణిత శాస్త్రాన్ని మినహాయింపు ఇస్తున్నా– చరిత్ర కథనాలను, యాత్రా కథనాలను, చివరికి స్వీయ చరిత్రలు, పరాయి చరిత్రలు ఇవన్నీ కూడా – సాహిత్యంగానే చెలామణి అవుతున్నాయి. సంపాదకమండలి చర్చల్లో **మిసిమి** సాహిత్యంతో నిండిపోతున్నదని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జీన్ పాల్ సార్త్రే What is Literature? అని సాంద్రతగల చర్చ చేశారు. మన సాహిత్య విమర్శకులు తప్పక చదివే ఉంటారని ఆశించవచ్చు.

గ్రంథ పరిశీలనలు, పరిశోధనా వ్యాసాలు, వ్యక్తిత్వ విశ్లేషణ, సాహిత్యం కాబోదనే ఆశిస్తాం. అది వాఙ్మయమే. ధర్మబోధనలు ఏ వర్గీకరణంలోకి వస్తాయో ఇంతవరకు చెప్పబడలేదు. అరవిందుడు, రామకృష్ణ పరమహంస, రమణమహర్షి, జిడ్డు కృష్ణమూర్తి – వీరందరి రచనలో, ప్రసంగాలో, జీవితచరిత్రలో – ఏవైనా, ఎలా వర్గీకరిస్తాం? కల్పిత కథలను సాహిత్యమనలేము కదా! అయితే ఇంక సాహిత్యం ఎక్కడ మిగిలింది? నిజానికి **మిసిమి**లో భారత, రామాయణాలపై చర్చగాని, విశ్లేషణలుగాని అంతగా చోటుచేసుకోవు. అనువాదాలు సాహిత్యం కాకపోయినా, అనువాద సాహిత్యమనే చెలామణి చేస్తున్నాం. వాఙ్మయాన్ని నాటకాలుగా మలిచారు, ప్రదర్శించారు. నాట్యంగా మార్పుచేశారు, అభినయిస్తున్నారు. చివరికి సంగీతంగాను విడగొట్టి పాడుతున్నారు. ఇక సినిమాపాటల సాహిత్యానికి పెద్దలే పెద్దపీట వేస్తున్నారు. ఏది సాహిత్యం అందాం, దేనిని సాహిత్యం కాదందాం?

"ఏముంది ఈ సాహిత్యంలో? పురాతనమైనా, ఆధునికమైనా, పదాలు, వాక్యాలు, పేర్లు, ఊర్లే కదా! స్వానుభవంలోనికి రానిది, కానిది సాహిత్యమని ఎలా అనాలి?" అని కదా రెండువందల ఏళ్లనాడే పెర్సీ బైషీ షెల్లీ వాపోయాడు.

ఇవన్నీ చర్చనీయాంశాలే. విశ్వవిద్యాలయ ఆచార్యులు, పండితులు, ఈ చర్చలో పాల్గొంటే **మిసిమి**కి ఎంతో మేలు చేసినవారవుతారు. వారపత్రికలు, సినిమాపత్రికలు సాహిత్య సేవ చేస్తున్నట్లు పరిగణించాలా? ఇప్పుడు అన్ని హంగులతో, పంచరంగులతో ప్రతిదినము వస్తున్న దినపత్రికల మాటేమిటి – వారు ప్రత్యేకంగా 'సాహిత్య అనుబంధం' అని అంటూ ప్రచురించేది ఏమిటి?

సాంఘిక నవలలో సమకాలీన జీవన చిత్రం, చరిత్రలు ఉంటాయి. ఉదాహరణకు ఈ సంచికలోని 'ఇందులేఖ' విశ్లేషణ. స్వీయ చరిత్రల్లో స్వానుభవం గాఢంగా ఉంటుంది. ఉదాహరణకు ఈ సంచికలోని 'స్వీయ చరిత్రల్లో తల్లి ప్రస్తావన'. ఆలూరి బైరాగి 'ఆగమగీతి' ఎటువంటి సాహిత్యం? తనకు, సంఘానికి జరిగిన ఘర్షణతాలూకు రవ్వలు కాదా. ఇది స్వానుభూతిలో సాంఘిక చరిత్ర కాదా. ఈ సంచికలోనే సంస్కరణోద్యమ రచనలను ఏమని వర్గీకరిద్దాం?

తెలివిగల వక్తిత్వ వికాస నిపుణులు 'భగవద్గీత'ను, వివేకానందుని రచనలను చివరికి భీష్ముని మరణ శాసనాలను విజయసోపానాలకు అన్వయించి సాహిత్య సృష్టి చేస్తున్నారు. మనం నిత్యమూ మాట్లాడుకునే 'సంకల్ప బలా'న్ని ఇప్పటి ఎన్.ఎల్.పికి – 'ట్రెయిన్ యువర్ బ్రెయిన్'గా విశ్లేషించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇవన్నీ పుస్తకాలుగా అంటే లిటరేచర్‌గా, అంటే సాహిత్యంగా చెలామణి అవుతున్నాయి. కిం కర్తవ్యం?



ఇప్పుడు తెలుగులో సాహిత్యం కానిదేముంది? ఉన్నదాంట్లో ఏమున్నదో చూడాలి. కొత్త విషయం, కొత్తకోణం ఆవిష్కరింపబడిందా? ఆలోచింపచేస్తుందా? ఎంతవరకు పరిశోధనాంశాలున్నాయి అని పరిశీలించాలి.

అంతగా లోతులేని ఈ సాహిత్య సముద్రంలో మన వేట సాగించటమే మన కర్తవ్యం అనుకోవటంలో కొంత ఊరట.

**– సంపాదకులు**

# మహిళా సభ అధ్యక్షత

ఆర్యా -

తమ లేఖ జేరినది. ఆహ్వాన సంఘము వారు, నన్ను రాబోయే కమ్మవారి మహిళా సభకు అధ్యక్షురాలిగా యెన్ను కొన్నందుకు నా కృతజ్ఞతా వందనములను అందుకొనుడు. జ్ఞాన విద్యా సంపత్తిలో నా కన్న మిన్నలగు సుప్రసిద్ధ కమ్మ విదుషీమణులెందరో యున్నప్పటికిని, తామెల్లరు నాకొసంగదలచిన యా గౌరవము, స్థానము నాకు చిరకాలము స్మరణీయమై యుండును.

కాని, నేనీ బాధ్యతను అంగీకరింప జాలనందులకు విచారముగా ఉన్నది. దేశీయులెల్లరు, దేశ మోక్షమునకై స్వరాజ్య సంప్రాప్తికై యీ దినాలలో సంఘ మత విభేదముల మరచి సేవ చేయవలసి వున్నది. కాని మన పురుషులలోనే ప్రజ్వరిల్లుచున్న, సాంఘిక తత్త్వము, మతాభిమానము, మన దురదృష్టవశాత్తు, మన జాతీయ ప్రయత్నములకు, అత్యంతముగా ఎదురగు చున్నది. వెనకటి కాలపు స్త్రీలలోనే గాక, ఉద్యోగాలు కోరే విద్యావంతులైన వారిలో కూడ కులతత్త్వము పెచ్చు పెరుగుచున్నది. బ్రిటీషు వారికి కూడ, యాకులతత్త్వము మన యందు ప్రజ్వరిల్లటమే ఉపయోగము. కనుకనే భారత దేశపు నారీమణుల సంఘము వారి కోర్కెను నిర్లక్ష్యపరచి, రౌండు టేబులు సభలో శ్రీమతి బీగము షానవాజ్ గారు కోరినట్లు, భారతీయ స్త్రీ లోకమునంతను ఒకే బృందముగా ఎన్నికల కోసము లెక్కించనైరి.

సాంఘికావమానముల రెచ్చగొట్టుట వలన పురుషులు తమకు లొంగిపోయినారని తెలుసుకున్న బ్రిటిషు వారు స్వాతంత్ర్యమును, ఒక్క రాజకీయ విషయాలలోనేగాదు సాంఘిక, ఆర్థిక వ్యవహారాలలో కూడాను, తీవ్రముగా కోరుచున్న మన స్త్రీలయందు గూడా విభేదాలు వృద్ధి చేయడానికి పూనుకొన్నారు. అందుకనియే హిందూ స్త్రీలందరు హిందూ యువతులను, మహమ్మదీయ సోదరీ మణులు, మహ్మదీయ స్త్రీలను, తమ తమ ప్రతినిధులుగా, రాబోయే శాసన సభలకు ఎన్నుకోవాలని బ్రిటిషు వారు తీర్మానించారు.

శ్రీ గాంధీమహాత్ముని దయవలన, పట్టణములందేయుండి, ఉద్యోగులు కుటుంబీకులైన స్త్రీలకు చెందియుండిన, భారత నారీమణుల యుద్యమము, పల్లెటూళ్ళ స్త్రీల పరమైనది. ఘోషాయందు, ఘోష పడుచున్న స్త్రీలు గ్రామాలలో పూర్వాచారములకు లొంగిపోయి యుండిన స్త్రీలు రైతాంగమందు, అణగి మణగి పోయి యుండిన స్త్రీలు, దిక్కు మొక్కులేక, అజ్ఞానమందేగాక, జీవితంలో మెచ్చుకొనదగిన లక్ష్యములేని స్త్రీలు, మహాత్ముని దివ్యశక్తివలన కండ్లు తెరచినారు. రాచకీయ స్వాతంత్యము కోరుచున్నారు. సాంఘిక స్వాతంత్ర్యము పొందుతున్నారు. స్త్రీ లోకమందు జాతీయోద్రేకము, దేశాభిమానము స్వార్థత్యాగ బుద్ధి ప్రజ్వరిల్లు చున్నది. ఇట్టి పరిస్థితులలో మనము, కుల బేధాలను తిరిగి పెద్దజేయటం న్యాయముకాదు. రైతాంగ మందు, అణగిమణగి పోయి యుండిన స్త్రీలు, దిక్కు మొక్కులేక, అజ్ఞానమందే గాక, జీవితంలో మెచ్చుకొనదగిన లక్ష్యములేని స్త్రీలు, మహాత్ముని శక్తివలన కండ్లు తెరచినారు. రాచకీయ స్వాతంత్ర్యము కోరుచున్నారు. సాంఘిక స్వాతంత్ర్యము పొందుచున్నారు. స్త్రీ లోకమందు జాతీయోద్రేకము, దేశాభిమానము స్వార్థత్యాగ బుద్ధి ప్రజ్వరిల్లు చున్నది. ఇట్టి పరిస్థితులలో మనము, కుల బేధాలను తిరిగి పెద్ద జేయటం న్యాయము కాదు.

రైతాంగ స్త్రీలందరికి ఒకే విధమైన అవసరాలు కలవు. రైతాంగంలో మిళితమైన కమ్మ, రెడ్డి, తెలగ, వెలమ, హరిజన కులాలు స్త్రీలకు, గణింప దగిన వేరు వేరు అవసరాలు లేవు. భారత నారీమణులందకీ అవసరమైన కనీసపు

అవసరాలు తీర్చుటకే, మన దేశాన తగినంత ఆందోళన వున్నప్పుడు, వివిధ కులాల ప్రత్యేక అవసరాల గురించీ ఆలోచించడానికి యిది అదును కాదేమో.

గాంధీ మహాత్ముని పిలుపు ననుసరించి, జైలునకు పోయి వచ్చిన నేను, జాతీయాభివృద్ధికై, రైతాంగ లాభమునకై, భారత నారీమణుల శ్రేయమునకై, నాకు అవకాశము కల్గినప్పుడెల్లను సాధ్యమైనంత సాయము చేయ బ్రయత్నించుట తప్పనిసరిగదా!

ఇట్లనుటవలన నాకు సంఘాభిమానం లేదని గాదు. నాకును, నా స్వకులము యెడల ప్రేమ కలదు. అభిమానము గలదు. కమ్మ యువతీమణులు క్రిందటి జాతీయ సంరంభమందు త్యాగము చేయుటలో, కష్టముల భరించడములో, ఆంధ్రనారీ లోకమున ప్రథమ తాంబూలము పొందగలరని నేను గూడా గర్వించు చున్నాను. కమ్మ యువతులు చేబ్రోలులోను, రేపల్లె తాలూకాలోను, హరిజన సేవ చేయడంలో, అంటరాని తనాన్ని రూపు మాపడంలో ముందంజ వేయు చున్నందులకు హర్షించు చున్నాను. కమ్మ కులమునకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన కీ॥శే॥ అన్నపూర్ణాదేవిని ప్రేమ పూర్వకంగా స్మరించు కొంటున్నాను. తన యావదాస్థిని, స్త్రీలోక మోక్షమునకై అర్పించిన, సంఘ సంస్కారులలో ప్రథమురాలు మూల్పూరి చుక్కమ్మగారు, తుమ్మల దుర్గాంబగారు కమ్మవారని సంతోషపడుచున్నాను.


భారతీదేవి రంగా

కాని నాకు తోచినంత వరకు జాతీయ స్వాతంత్ర్య సంపాదనలోనే, భారతీయులందరి అభ్యుదయ మందే, భారత నారీమణుల త్యాగ మహిమ యొక్క, విజృంభణమందే, నా స్వసంఘీయుల యొక్క మోక్షము, అభివృద్ధి, గౌరవ మర్యాదల పెంపు యిమిడి యున్నవని భావించు చున్నాను. కనుక నాపై సభానిర్వహణ భారము మోపవద్దని మిమ్ముల ప్రార్థించు చున్నాను. నేను మీరు చూపెట్టిన గౌరవమును అంగీకరించజాల నందులకు నా సంఘములో కొందరు నాపై కినిసెదరని యెరుంగుదును. ఐనను జాతీయ స్వాతంత్ర్యమును వాంఛించు యీ దినములలో, నేను మరొక విధంగా ప్రవర్తించుటకు సావకాశములేదని గ్రహించి నన్ను మన్నింతురుగాక!

కమ్మవారి స్త్రీలేగాక పురుషులు గూడా దేశమాత ఋణము తీర్చుకొన బ్రయత్నింతురుగాక. కమ్మస్త్రీలు ఘోషా నుండి స్వాతంత్ర్యము పొంది, రైతు లోకమునకు సిరి శోభలను కల్గింతురు గాక!

నేను అనారోగ్యముగా యుండుట వలనను, గ్రామమున లేని కారణముచే, మీకు జవాబిచ్చుటలో ఆలస్యమైనందులకు క్షమించ వేడుచున్నాను.

రామినీడు విద్యాలయం
నిడుబ్రోలు
12-3-1934

ఇట్లు
మీ సోదరి
భారతీదేవి రంగా

(మార్చి 8, ప్రపంచ మహిళా దినోత్సవం)

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=2621](http://kinige.com/kbook.php?id=2621)**

* * *

**Read old issues of Misimi @**

**[http://kinige.com/kbrowse.php?via=author&name=Misimi&id=35](http://kinige.com/kbrowse.php?via=author&name=Misimi&id=35)**